క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): మండలంలోని నాగరాలకు చెందిన వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 13న మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీరంగాపురం ఉన్నత పాఠశాలలో 2001–2002 బ్యాచ్‌కు చెందిన ఆయన స్నేహితులు అందరూ కలిసి బాధిత కుటుంబానికి రూ 27,500ల నగదును అందజేశారు. కార్యక్రమంలో నరేష్ యాదవ్, గోపాల్‌నాయక్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి



చిన్నంబావి: జూరాల ప్రాజెక్ట్ చివరి ఆయకట్టు ప్రాంతాలైన కొప్పునూరు, వెల్టూరు, అయ్యవారిపల్లి, చిన్నమారు గ్రామాల వరకు సాగునీరు అందించాలని మాజీ మంత్రి జూపల్లి అనుచరులు రామచంద్రారెడ్డి, కృష్ణప్రసాద్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈనెల 23న తాము ధర్నా చేయడంతో సాగునీటిని విడుదల చేసినా ఇంతవరకు గ్రామాలకు సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రంజిత్‌కుమార్, జేజారెడ్డి, వడ్డెమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు



అమరచింత: వసంత పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్, విజేత ఉన్నత పాఠశాలలో హోమాలతో పాటు వ్రతాలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని తల్లిదండ్రుల చేతుల మీదుగా నిర్వహించారు. సరస్వతి దేవి కటాక్షంతో వసంత పంచమి రోజున విధ్యభ్యాసం చేస్తే ఉన్నత చదువులు చదివి అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని వేదపండితులు తెలిపారు.

కనులపండువగా మహాపడిపూజ



ఖిల్లాఘనపురం: మండలంలోని ఆగారం గ్రామంలో గురువారం మహాశివుడి మహాపడి పూజను కనుల పండువగా నిర్వహించారు. శివ మాలధారులు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా పూజలు చేశారు. మహాశివుడికి మొదటగా అభిషేకం తరువాత పూలు, పండ్లు, కుంకుమ, గంధం, పసుపు, ద్వీపాలు తదితర వాటితో ఎంతో అందంగా అలంకరించిన మెట్లపై స్వామివారిని ఉంచి పూజలు చేశారు. అనంతరం మాలధారులకు బిక్ష, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పాఠశాలకు టీవీ వితరణ

ఖిల్లాఘనపురం: మండలంలోని పర్వతాపురం ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన నాగ మల్లేష్‌గౌడ్ టీవీని అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు పలు పాఠ్యాంశాలు బోధించేందుకు ఇబ్బందులు వస్తుందని ఉపాధ్యాయులు చెప్పడంతో స్పందించిన ఆయన రూ.48 వేల విలువ చేసే టీవీని గురువారం హెచ్‌ఎంకు అందజేశారు.

పెబ్బేరు: మండలంలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన శ్రీనివాస్‌యాదవ్ గురువారం 10 డెస్క్ బెంచీలు, ట్రాలీస్పీకర్ వితరణ చేశారు. తన తండ్రి గొల్ల పెద్ద బాలయ్య జ్ఞాపకార్థం కుమారులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రిని పాఠశాలకు అందించారు. అలాగే సాయి భజన మండలి ఆధ్వర్యంలో స్వరాజ్య బాబు రెడ్డి, శ్రీశంకర్ బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు.

విద్యార్థినులకు సైకిళ్ల అందజేత

కొత్తకోట: మండలంలోని సంకిరెడ్డిపల్లికి చెందిన ప్రవాస భారతీయుడు అమర్‌రెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. గ్రామానికి వచ్చిన ప్రతిసారి ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం అలవాటు అయిందని అమర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాజు, ఉప సర్పంచ్ శాంతిభూషణ్‌రెడ్డి, హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు, ధర్మయ్య, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.





పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..



ఖిల్లాఘనపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



గోపాల్‌పేటలో..



అప్పారెడ్డి పాఠశాలలో..

మువ్వన్నెల రెపరెపలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించారు. యువత త్రివర్ణ జెండాలతో ఊరేగింపు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించంచాయి. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శిరీష, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, కేఎస్ రత్నం, చైర్‌పర్సన్లు సుభేశిని, కరుణశ్రీ, మంగమ్మ, కమిషనర్లు వెంకటేశ్వర్లు, రమేష్, మహమ్మద్ ఖాజా, ఎంపీపీలు గుంత మౌనిక, కృష్ణానాయక్, డాక్టర్ చుక్క మాలతి, మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, సంధ్య, ఆవుల శైలజ, జెడ్పీటీసీలు సామ్యనాయక్, మార్క సరోజ, భార్గవి, పద్మ, తహసీల్దార్లు బాల్‌రెడ్డి, భానుప్రకాష్, సునీత, ఏసయ్య, చాంద్‌పాషా, సింధూజ, సింగిల్ విండో చైర్మన్లు వంశీధర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కోదండ రామిరెడ్డి, ఎస్ఐలు నాగశేఖర్‌రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్‌గౌడ్, రామస్వామి, శివనాగేశ్వర నాయుడు, నాగన్న, సీడీసీ చైర్మన్ చెన్న కేశవరెడ్డి, ఏఓ మున్నా, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఉసేనప్ప, వెంకటేశ్వర్లు, జ్యోతి, డాక్టర్లు హరినాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఖిల్లాఘనపురంలో..



పెద్దమందడి పోలీస్‌స్టేషన్‌లో..



వనపర్తి రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద..



కొత్తకోట పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో..



అమరచింత తహసీల్దార్ కార్యాలయం వద్ద..



చిన్నంబావిలో..



అమరచింతలో..



ఆత్మకూర్ ఎంపీడీఓ కార్యాలయంలో..



మదనాపురంలో..



వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద..

ఔదార్యం చాటుకున్న ఎంపీపీ



డీలర్ నాగరాజుకు నగదును అందజేస్తున్న నాయకులు

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): మండలంలోని మద్దిగట్లకు చెందిన ఓ నిరుపేద యువతి పెళ్లికి రూ.50వేలు ఆర్థికసాయం అందజేసి ఎంపీపీ మేఘారెడ్డి ఔదార్యం చాటుకున్నారు. మద్దిగట్లకు చెందిన డీలర్ నాగరాజు కుమార్తె జీవిత వివాహం శనివారం జరుగనుంది. ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాంచంద్రయ్య, మాజీ సర్పంచ్ నారాయణ డీలర్ నాగరాజు కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీపీ రూ.50వేలు నగదును తన అనుచరుల ద్వారా మద్దిగట్లకు పంపించారు. తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సహాయం చేయడం గొప్పగా భావించిన నాగరాజు దంపతులు ఎంపీపీ మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నత్తి చంద్రయ్య, యాదయ్యచారి, నగేష్‌యాదవ్, రమేష్, శివరామ్, బండెన్న సాయిలు, రాంబాబు తదితరులు ఉన్నారు.

దుర్గామాత ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కొత్తకోట రూరల్ (పెద్దమందడి): మండలంలోని పామిరెడ్డిపల్లి శివారులో గల వైరాలగుట్టపై దుర్గామాత ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమిపూజ చేశారు. బలిజపల్లికి చెందిన జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రమేష్‌గౌడ్ ఆలయ నిర్మాణానికి కావల్సిన నిధులు సమకూర్చడానికి ముందుకొచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి, సర్పంచ్ సిద్ధయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, దత్తాత్రేయరెడ్డి, శ్రీపురం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతుల మేలు కోసమే పశు వైద్య శిబిరాలు



రైతులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

పాన్‌గల్: రైతుల మేలు కోసమే ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పశు వైద్యశాల ఆవరణలో జాతీయ సేవా పథకం ద్వారా ఉచిత పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ కళాశాల ప్రొఫెసర్లు, చివరి సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. వైద్య శిబిరంలో 35 ఎదకు రాని పశువులకు, 21 చూడి పశువుల నిర్ధారణ, 13 పశువులకు చర్మవ్యాధులు, 22 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు మండల పశు వైద్యాధికారి డా శ్యామ్ తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్యనాయుడు, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణంలో ఉద్రిక్తత

ఆత్మకూర్: కల్వర్టు నిర్మాణంలో అభిప్రాయ భేదాలు రావడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఒకరిపై ఒకరు చేయిచేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఆత్మకూర్ మండలంలోని పిన్నంచర్లలో మాజీ సర్పంచ్ కల్వర్టు నిర్మాణ పనులను చేపడుతున్నారు. గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా పనులు ఎలా చేపడతారని సర్పంచ్ వర్గం పనులను అడ్డుకున్నారు. గురువారం నిర్మాణ పనుల వద్ద గ్రామస్తులు వందల సంఖ్యలో చేరుకుని పనులు చేయాలంటు కొందరు, చేసేది లేదని మరికొందరు పట్టుబట్టారు. ఈవిషయమై ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఒకరిపై ఒకరు దాడులకు తెగబడ్డారు. ఈ సంఘటనతో గ్రామంలో ఉద్రిక్తత వాతవరణం నెలకొంది. విషయం తెలుసుకున్న సీఐ రత్నం, ఎస్ఐ మహేష్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాల వారిని శాంతింపజేసారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నారు.



ఇరువర్గాల వారిని శాంతింపజేస్తున్న పోలీసులు

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



కొత్తకోట రూరల్ (పెద్దమందడి): మండలంలోని వెల్టూర్‌లో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి సొంత ఖర్చులతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను గురువారం ఎంపీపీ మేఘారెడ్డి ప్రారంభించారు. వెల్టూర్ స్టేజీ వద్ద రెండు, గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద నాలుగు మొత్తం ఆరు హైమాక్స్ లైట్లను రూ.4లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో హైమాక్స్ లైట్లను సొంత ఖర్చులతో ఏర్పాటుకు కృషి చేసిన శ్రీనివాస్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష, గ్రామస్తులు నరేష్, రామకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, మహేష్, ఆంజనేయులు, రవి తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

పాన్‌గల్: గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తోడ్పాటుతో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శాగాపూర్‌లో రైతుల పొలాలకు వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే అందించిన నియోజకవర్గ నిధులు రూ.5 లక్షలతో చేపట్టే ఫార్మేషన్ రోడ్డుకు స్థానిక సర్పంచ్ మౌనికతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు సాఫీగా వెళ్లేందుకు వీలుగా రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాముయాదవ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్యనాయుడు, ఉప సర్పంచ్ లలిత, బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్యయాదవ్, రఘుపతినాయుడు, డా.తిరుపతయ్య, కృష్ణయ్య, మల్లేష్‌యాదవ్, చంద్రయ్య బాలస్వామి, రమేష్‌నాయక్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

'రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే'

అమరచింత: రానున్న ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కేశం నాగరాజుగౌడ్ అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో అంబేద్కర్, మహాత్మాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 6 నుంచి రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపడుతున్న పాదయాత్రకు మద్దతుగా మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ మహంకాళీ విష్ణు, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జుబేర్‌అహ్మద్, విష్ణువర్ధన్, తౌఫిక్, విజయ్, శ్యాం, నాగునాయక్, విజయ్, నరసింహులుగౌడ్ పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాగరాజుగౌడ్

క్యాలెండర్ ఆవిష్కరణ

నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు ప్రజలతో కలిసి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిన్నంబావి: రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పెద్దదగడ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యూత్ కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ వేముల మధుగౌడ్ అన్నారు. పెద్దదగడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు, స్టడీ మెటీరియల్ అందించారు. పదో తరగతి పరీక్షల్లో పాఠశాల మొదటి స్థానంలో వచ్చిన వారికి రూ.5 వేలు, ద్వితీయ స్థానం వచ్చిన వారికి రూ.3 వేలు అందిస్తానని అదేవిధంగా మండల స్థాయిలో మొదటి ర్యాంక్ వస్తే రూ.10 వేలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్యాడ్‌లు అందజేస్తున్న నాయకులు

రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తకోట: రైతులు పొలాలకు నీళ్ల పెట్టేందుకు బోర్లకు ఉపయోగించే కరెంట్ మోటార్లకు సంబంధించిన స్టార్టర్లను పీఏసీఎస్ ద్వారా సబ్సిడీ కింద అందజేసినట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడి తెలిపారు. రైతులు బయటి మార్కెట్‌లో స్టార్టర్ కొనుగోలు చేస్తే రూ.3వేలకు పైగా ఉంటుందని, సొసైటీ ద్వారా సబ్సిడీ కింద రూ.1850 ఇస్తున్నామని తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాము సబ్సిడీ ద్వారా అందజేసే స్టార్టర్లు నాణ్యవంతంగా ఉంటాయని, ఎక్కువ రోజులు వాడుకునే అవకాశం ఉంటుందన్నారు. సీఈఓ బాలరాజు, డైరెక్టర్లు భాస్కర్, గుంత సురేష్, రాజు, నాగరాజు, నర్సింహులు, నాగేంద్రం కార్యాలయ సిబ్బంది శివ, చందు, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



రైతులకు స్టార్టర్లు అందజేస్తున్న వంశీధర్‌రెడ్డి